# పెళ్ళి కుదిర్చి చూడు

అలపర్తి రామకృష్ణ

"పెళ్ళి సంబంధాలు చూడటం మాటలనుకున్నావయ్యా! ఓ పెళ్ళి సంబంధం కుదిర్చిచూడు నీకే తెలుస్తుంది కేంద్రం దగ్గర తెలుగుగంగ ప్రాజెక్టుకు అనుమతి తేవడం తేలికగాని, మంచి వరుడిని సంపాదించడం చాలా కష్టం" అనేవాడు దాలయ్య కాఫీ చప్పరిస్తూ.

"నీకు పుణ్యం వుంటుందిగాని దాలయ్యా...నా కూతురికి మంచి వరుణ్ణి చూపిపెట్టవయ్యా!" ప్రాధేయపడుతూ అడిగేరు వో ఆడపిల్లలతండ్రి దాలయ్యని

"మంచివరుడు కావాలంటావేగాని వో వందకాగితం దారి ఖర్చులకు నా మొహాన పడెయ్యవ్."

యాభై రూపాయల కాగితం దాలయ్యకి సమర్పించుకున్నాడు ఆడపిల్లల తండ్రి. తనకు ఎటువంటి అల్లుడు కావాలో, తను ఎంత కట్నమివ్వగలుగుతాడో చెప్పేసి. కాఫీటిఫిన్ బిల్లు చెల్లించి వెళ్ళిపోయాడు ఆడపిల్లల తండ్రి.

దాలయ్య మాత్రం హోటల్లో నుంచి కదలలేదు. మరో ఖాతాదారుడుకోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు.

అతనికి యాభై యేళ్ళు వుంటాయి. భారీ విగ్రహం. మాటలతో ఎదుటవారి కడుపునింపే చాతుర్యం వుంది. అగ్గిపుల్లలతో తాజ్‌మహల్ కట్టే నేర్పు వుంది. మురుగుకాలువని గోదావరినది అని నమ్మించే లౌక్యం వుంది మంచి సంబంధం కుదిర్చినందుకు పెళ్ళికూతురి తండ్రి దగ్గర కొంత డబ్బు గుంజెయ్యడం, పెళ్ళికొడుకు కట్నం డబ్బుల్లో కమీషన్ కొట్టెయ్యడంలో ఘనుడు.

అతని చేతిలో ఎప్పుడూ వో తోలు సంచి వుంటుంది. అందులో నాలుగైదు జిల్లాల పెళ్ళిగాని అమ్మాయిల, అబ్బాయిల ఫోటోలు-వాళ్ళ తాలూకు వివరాలు రాసివున్న పుస్తకాలు వుంటాయి.

సుబ్రహ్మణ్యం వచ్చి దాలయ్యకు ఎదురుగా కూర్చున్నాడు.


రెండేళ్ళ క్రితం అతనికి పెళ్ళి సంబంధం కుదిర్చింది దాలయ్యే.

"ఏం బాబూ...కులాసాయేనా... యిప్పుడు కొడుకా? కూతురా?" అతన్ని అడిగేడు.

దాలయ్యవైపు ఎగాదిగా చూశాడు అతను.

"గుర్తుపట్టలేదా! మీ పెళ్ళి కుదిర్చింది

కాలుస్తున్నది మీరు మాత్రం రాంబులా ఉన్నారు. పీలుస్తున్న నాకు ఊపిరితిత్తులు పాడైపోతున్నాయని చెప్పారు డాక్టర్ గుర్తుందా..?!




నేనేగదయ్యా...యాభై వేలు కట్నం మీకు ఎక్కువవచ్చేటట్లు చేసింది నేనేగా" అన్నాడు దాలయ్య నవ్వుతూ.

దాలయ్యని గుర్తుపట్టేసేడతను.

"నువ్వు ఇక్కడ దాపురించావన్న మాట...నువ్విక్కడ వున్నావని తెలిస్తే ఈ హోటల్ వైపుకే వొచ్చేవాడవి కాదు. మానాన్న డబ్బుకి ఆశపడకాడని తెలిసి మా మావచేత డబ్బువల విసిరించావ్. ఆ వలలోకి వచ్చి తోశాడు మానాన్న వ్యాపార సంబంధాలు తప్పితే ఆదురాగం అప్యాయతలంటే తెలియనివాళ్ళ మధ్య పడి ఊపిరాడక కొట్టుకు ఛస్తున్నాను" చీదరించిన మొహంతో అన్నాడతను

"నాకు బుద్ధిలేదని వొప్పుకుంటు న్నాను. చదువుకున్నవాడివి నీ తెలివి తేటలు ఏమయ్యాయి? గంగిరెద్దులా తండ్రి కట్టమన్న పిల్లకు తాళిబొట్టు కట్టడమేనా? నువ్వొక్కడివి తప్పితే నేను పెళ్ళిళ్ళు కుదిర్చినవాళ్ళంతా సలక్షణంగా కాపురాలు చేసుకుంటున్నారు" అన్నాడు దాలయ్య గర్వంగా.

"ముక్కూ మొహం తెలీనివాళ్ళని నువ్వు కలిపి మూడుముళ్ళు వేయించడ మేమిటి? అమ్మాయి మనస్సేమిటో అబ్బాయికి తెలీదు-అబ్బాయి అభిరుచు లేమిటో అమ్మాయికి తెలియకుండా ఇద్ద రిని బలవంతంగా కలిపేస్తే వాళ్ళేం సుఖంగా కాపురం చేస్తారు? పెద్దవాళ్ళు కుదిర్చిన సంబంధాలయినా బాగా పరిచయమున్న కుటుంబాలతో వియ్యమందితే ఏ చిక్కులూ వుండవ్...నా సంగతి చూడు...నీళ్ళలో నుంచి బయటపడ్డ చేపలా గిలగిలా కొట్టుకుంటున్నాను...

డబ్బున్నదనే గర్వంతో నన్ను తోలు బొమ్మలా ఆడించేస్తున్నారు" అన్నా డతను దిగులుగా.

అతనితో ఎక్కువ సేపు మాట్లాడటం మంచిదికాదని హోటల్లో నుంచి బయట కొచ్చాడు దాలయ్య.

"నాకూ కూడ ఓ సంబంధం చూడండి దాలయ్యగారూ!" అన్నాడు కిళ్ళీకొట్టతను. ఆ కిళ్ళీకొట్టతనికి అప్పటికే మూడు పెళ్ళిళ్ళు అయ్యాయి. ముగ్గురు భార్యల్ని వొదిలేశాడు.

దాలయ్యకు వొళ్ళుమండిపోయింది.

"ప్రతి అడ్డమైనవాడికి నేనే దొరికాను ...నీ ఏడుపేదో నువ్వు ఏడ్వు" సుబ్రహ్మణ్యం మీద కోపం కూడ కిళ్ళీ కొట్టతని మీద చూపించి నాలుగడుగులు ముందుకు వేశాడు.

స్కూటరు మీద వెళుతున్న సూరి బాబు కన్పించేడు. చప్పట్లు కొట్టి వెళు తున్నతన్ని ఆపేడు దాలయ్య.

"కొంచెం లిబర్టీ దాకా లిఫ్టు యివ్వ వయ్యా!" సూరిబాబును అడిగేడు. అతను దాలయ్య వైపు చిరాగ్గా చూసేడు.

"నా స్కూటరు ఎక్కే అర్హత నీ కుందా? నా స్టేటస్ ఏమిటి...నీ బ్రతుకే మిటి? రోడ్డుమీద స్కూటరు ఆపి లిఫ్టు యివ్వమని మరోసారి అడక్కు" స్కూటర్ విసురుగా స్టార్ట్ చేసి వెళ్ళి పోయాడు సూరిబాబు.

దాలయ్య మొహం చిన్నబోయింది.

నయాపైసా ఆస్తిలేకపోయినా ఇంద్రు డని చంద్రుడని పొగిడి అతనికి పెళ్ళి సంబంధం కుదిర్చింది తనే...బుద్ధిగా ఉద్యోగం చేసుకునే కుర్రాడని, సిగిరెట్ తాగడని, కనీసం వక్కపొడి కూడ నోట్లో వేసుకోడని ఆ కుర్రాడి మామ చెవిలో ఇల్లు కట్టుకుని జోరీగలా మోగాడు తను...


లక్షాధికారి అవ్వగానే కళ్ళు నెత్తి మీద కొచ్చేయి...తనవంటి మరీ చులక నగా మాట్లాడుతాడా?

శరభయ్యవొచ్చి భుజం మీద చెయ్యి వేసేవరకూ అతని పెదవులు కోపంతో కంపిస్తూనే వున్నాయి.

"నువ్విక్కడున్నావా? నీకోసం ఊరంతా గాలిస్తున్నాను. మావాడు నా మాట వినడంలేదయ్యా...నువ్వు వాడికి ఎలాగోలా నచ్చజెప్పావంటే నీ ఋణం ఉంచుకోను...పదివేలు నీ చేతిలో పెడ తాను. వాడిని ఈ పెళ్ళికి వొప్పించే బాధ్యత నీదే!" అన్నాడు శరభయ్య.

పదివేలు...

కూతురిపెళ్ళి చేసెయ్యొచ్చు...తన దగ్గర ఓ నలభై వేలున్నాయి. ఈ పది వేలు కలిపితే యాభై వేలకి కూతురికి మంచి సంబంధమే వొస్తుంది...తను యిన్ని కష్టాలు పడుతోంది. కూతురు కోసం కదూ! ఇంటిపట్టున వుండకుండా కాలికి బలపం కట్టుకుని నాలుగూళ్ళు తిరిగి నాలుగురాళ్ళ వెనకేసుకున్నాడు.



వందకు పైగా పెళ్ళిళ్ళు కుదిర్చినా, ఆ డబ్బే లేకపోతే తన కూతురికి పెళ్ళి చేయగల స్థితిలో వుండేవాడా?

శరభయ్య యింటికి వెళ్లాడు.

శరభయ్య కొడుక్కి పెద్ద సంబంధం తెచ్చాడు దాలయ్య. పదిలక్షల కట్నం యివ్వడానికి కూడ యిష్టపడుతున్నారు ఆడపెళ్ళివాళ్ళు. శరభయ్య కొడుకే ఆ సంబంధం చేసుకోనని మొండిపట్టు పట్టాడు.

రెండుమూడు రోజులకోసారి వొచ్చి శరభయ్య కొడుక్కి నచ్చచెబుతూనే వున్నాడు దాలయ్య. చెప్పింది చెప్పకుండా ఆడపెళ్ళివాళ్ళ కుటుంబం గూర్చి గంటల కొద్దీ చెప్పేవాడు రాహుల్‌కు.

"అమ్మాయి బంగారపుబొమ్మలా వుంటుంది. పదిలక్షలకు పైగా కట్నం యిస్తారు...ఇంకా కావాల్సిందేముంది? ఈ పెళ్ళికి ఒప్పుకోవయ్యా మహానుభావా?"

"దాలయ్యగారూ! నే నొక అమ్మాయికి మనస్సు యిచ్చి మరో అమ్మాయి మెళ్ళో తాళిబొట్టు ఎలా కట్టేదండీ?" అన్నాడు రాహుల్.

"ఇచ్చిన మనస్సు తిరిగి తీసేసుకో బాబూ! నీ మనస్సు నీ యిష్టం... సినిమాలలో చూడటంలేదు... మనస్సు ఒకరికిచ్చి మనువు కుదరటం...డబ్బు నీ దగ్గర వుండాలేగాని నీ మనస్సును వందమందికి యిచ్చి తిరిగి తీసేసుకున్నా నిన్నేమనరు."

"ఆ అమ్మాయి కడుపులో నా రూపం కూడ పెరుగుతుంది."

"పెరగనియ్యవయ్యా...నీ రూపం కావాలనుకుంటే కడుపు వుంచేసుకుంటుంది...అక్కర్లేదనుకుంటే తీయించేసుకుంటుంది...ఆ పిల్లతో టెంపరరీ కనెక్షన్ మాత్రమే వుంచుకో...పర్మినెంట్ మాత్రం చెయ్యకు. నువ్వెన్ని టెంపరరీ కనెక్షన్స్ వుంచుకున్నా పరవాలేదుగాని ఈ సంబంధం మాత్రం కాదనకు...పెళ్ళయితే నిన్ను అమెరికా కూడ పంపే ఏర్పాట్లు చేస్తామన్నారు నీ కాబోయే మామగారు."

ఆలోచనలలో పడిపోయాడు రాహుల్.

ఆ మాత్రం అవకాశం దొరికితే చాలు. దాలయ్య యితరుల మెదడులలోకి దూరిపోతాడు

మరోగంట గడిచేక దాలయ్య మాటలకు తలఆడించక తప్పలేదు రాహుల్ కి.

అతని మెదడుపొరల్లో నుంచి ప్రేమించిన అమ్మాయి రూపం చెదిరిపోయి అమెరికా యాత్ర చోటుచేసుకుంది.

* * *


హుషారుగా ఇంట్లోకి అడుగుపెట్టాడు దాలయ్య.

చిటికెలువేస్తూ ఏదో పాట సన్నగా పాడుకుంటూ హాల్లో అటూయిటూ తిరుగుతున్న తండ్రిని చూడగానే ఏదో విశేషం వుందని పసిగట్టింది మానస.

"ఏమిటి నాన్నగారూ- మీరీ రోజు చాలా సంతోషంగా వున్నట్లున్నారు" అంది మానస మంచినీళ్ళ గ్లాసు తండ్రికి యిస్తూ

"అంతా నీ అదృష్టం తల్లీ! యీవేళ ఓ పెళ్ళి సంబంధం ఖాయమైంది. ఆ పెళ్ళికొడుకు నేను కుదిర్చిన సంబంధం చేసుకోనని ఎంత మొండికేసాడనుకున్నావ్!... ఏదో చాకచక్యంతో ఆ అబ్బాయి మనస్సు మార్చి పెళ్ళికి ఒప్పించాను... ఎవతెనో ప్రేమించాడట... దాన్ని తప్పితే మరో అమ్మాయిని పెళ్ళి చేసుకోనన్నాడు- వాడిని నా మార్గంలోకి తెచ్చేసరికి తల ప్రాణం తోకకి వచ్చింది- యీ పెళ్ళి కుదిర్చినందుకు మన కమీషన్ మగపెళ్ళివారో పదివేలు. ఆడపెళ్ళివారి తరఫున ఓ ఐదువేలు గిట్టుబాటవుతాయి" అన్నాడు ఆనందంగా దాలయ్య

"ఆ అబ్బాయి మన వూరివాడేనా?"




యథాలాపంగానే అడిగింది మానస.

"మన వూరివాడే తల్లీ- శరభయ్య గారి కొడుకు రాహుల్- యిదిగో ఆ అబ్బాయి ఫోటో కూడ వుంది చూడు" జేబులో నుంచి ఫోటో తీసి కూతురుకు చూపించేరు

మానస నెత్తిమీద హఠాత్తుగా పిడుగు పడ్డట్లయ్యింది.

ఆ ఫోటోలోని యువకుడినే ఆ అమ్మాయి ప్రేమించింది. ఆమె హృదయంలోనే కాకుండా కడుపులో కూడా చోటుచేసుకున్నాడతను.

"అంతా ఖాయమైనట్లేనా నాన్నా?" ఏదో ఆశ మెదడులో మెరిసి ఆ ప్రశ్న అడగగల్గింది.

"అంతా నిముషాలమీద దగ్గరుండి జరిపించేసేనమ్మా- తాంబూలాలు కూడ పుచ్చేసుకున్నారు...వచ్చే శనివారంనాడే పెళ్ళి...అంతా మన మంచికేలే తల్లీ— వాళ్ళిస్తామన్న డబ్బు చేతిలో పడగానే నీక్కూడ మంచి సంబంధం చూసి పెళ్ళి చేసేస్తామ... రెండుమూడు సంబంధాలు నలుగుతున్నాయనుకో। వాటిల్లో ఏదొక సంబంధం ఖాయంచేసేస్తామ" చెప్పుకు పోతూనే వున్నాడు బాలయ్య.

అతను తలతిప్పి కూతురువైపు చూసేసరికి కళ్ళుతిరిగి గద్దెమీద పడిపోయి వుంది మానస.

---